# దిశలు

## విజయలక్ష్మి మురళీధర్

బాధ.

తిండిలేని వాడికి బాధ. అడుక్కుంటేనన్నా దొరుకుతుందేమో!

బస్సులాగిపోతే డబ్బులిచ్చుకుని ఆటోలో వెళ్ళలేనివాడికి బాధ. కాళ్ళీడ్చుకుంటూనయినా గమ్యం చేరచ్చునేమో!

తల పగిలి రక్తం కారుతూంటే తల పగిలినవాడికి, చూసినవాడికి కూడా బాధ కలుగుతుంది.

కానీ ఒక మనిషి అకడమిక్ కారీయర్‌ని రాజకీయ ఊబిలో దిగించి లాగి లాగి హింసిస్తే ఎలా వుంటుంది!

వ్యవస్థ జాతి పేరిట ఒక వ్యక్తిని బాధ పెడితే ఆ బాధ ఎలా వుంటుందన్నది ఎవడికీ కనిపించదు. కనిపించినా ఎవరూ పట్టించుకోరు. ఆ వ్యక్తి ఒక్కడే బాధపడాలి.

ప్రస్తుతం అలాంటి బాధతో కుమిలిపోతున్నాడు సూపర్ స్పెషలిస్టు అయిన డాక్టర్ రాధాకృష్ణ.

ప్రతి మనిషికీ ఒక్కొక్క ఏడాదీ వయసు పెరిగిన కొద్దీ. ఆ పెరుగుదలతోబాటూ ఆ మనిషికున్న ఆశయాల సహాయంతో జీవనం కూడా ఒక పద్ధతిలో ఒక గమ్యాన్ని ఉద్దేశించి పైపైకి వెడుతుంటుంది.

స్కూలు, కాలేజీ, ఉద్యోగం, ఉద్యోగంలో ప్రమోషన్లు, చివరిదశలో ఉన్నతోద్యోగిగా రిటైరవడం. ఆ చివరి దశకోసం బాలుడిగా వున్నప్పటినుంచీ కృషి మొదలవుతుంది.

నిజానికి రాష్ట్రంలోని పేరెంట్ ఇన్స్‌టిట్యూషన్‌లో ఆ బాధ్యతగల పోస్టుని నిర్వహించడానికి ఎక్స్‌పీరియన్స్ వున్న మనిషిని పిలిచి బతిమిలాడి మరీ ఇవ్వవలసిన పోస్టుని అతి దారుణంగా ఏమాత్రం ఎలిజిబిలిటీ లేని వాడికిచ్చారు

ఆ కృషి కారణంగానే రాధాకృష్ణ ప్రతీ క్లాసులోనూ ఫస్టు మార్కులు తెచ్చుకుని అందరిచేతా మన్ననలని పొందాడు. ఆ కృషికి ఫలితంగానే డాక్టరవడమే కాకుండా ఒక సూపర్ స్పెషలిస్టు కూడా అయ్యాడు.

సివిల్ సర్జన్‌గా ప్రమోషన్ వచ్చినప్పుడు డిస్ట్రిక్ట్ హాస్పిటల్లో పోస్టింగ్ వచ్చినప్పుడు, ఆనందంగానే వెళ్ళాడు. గవర్నమెంట్ రూలు ప్రకారం ఆర్డర్ ప్రకారం పనులు చేయడమే సిన్సియారిటీకి నిదర్శనం అనుకున్నాడు. అలా అనుకుని తల్లిదండ్రుల్ని, ఇల్లూవాకిల్నీ వదులుకుని సీనియారిటీ సంపాదించుకున్నాక ఎలాగూ సిటీకే వస్తాననే ఆలోచనతో చిన్న వూరికేయినా ఆనందంగా వెళ్ళాడు.

అలా మూడేళ్ళు అయిదేళ్ళు, ఏడేళ్ళు, పదేళ్ళు, పన్నెండేళ్ళు.

ఎవరైనా రిటైరవుతేకానీ తనకు హైదరాబాద్‌లో పోస్టింగ్ రాదని తెలుసు. అందుకే ఆ అవకాశం కోసం చాలా పేషన్స్‌తో ఎదురుచూసాడు.

ఆఖరికి ఆ అవకాశం రానే వచ్చింది. హైదరాబాద్‌లోని మెయిన్ హాస్పిటల్‌లో ఒక సూపర్ స్పెషలిస్టు రిటైరవడంతో రాధాకృష్ణ జీవితంలో ఓ పెద్దమలుపు ఏర్పడే అవకాశం కలిగింది.

ఎందుకైనా మంచిదని తన తల్లిదండ్రులు అదే ఊరిలో వుండడం మూలానా ఆ పోస్టుకి అన్ని అర్హతలు కలిగి వుండడం మూలానా ఆ పోస్టు తనకిప్పించవలసిందిగా హైయ్యర్ అథారిటీస్‌కి రిక్వెస్టు కూడా పెట్టుకున్నాడు.

అదేమిటంటే మీకు కాకపోతే ఎవరికిస్తారు! ఎనీవే కంగ్రాట్యులేషన్స్ అన్నారందరూ.

"ఏమండీ డాక్టరుగారూ ఎప్పుడు వెడుతున్నారు?"

"ఇదిగో ఆర్డర్సు ఎప్పుడు వస్తే అప్పుడు'?

పిల్లలు కొత్త స్కూళ్ళ గురించి భార్య కొత్త గెటప్ గురించి ఆలోచించసాగారు.

కానీ సడన్‌గా తను ఎక్కబోతున్న నిచ్చెన పైమెట్టు నరికేసారనీ, అలా నరికేయడమే మామూలు పద్ధతి అయిపోయిందని తెలుసుకున్న రాధాకృష్ణకి బుర్ర తిరిగిపోయింది.

మనిషి విలువల్ని పూర్తిగా వదిలేసాడని తెలుసుకుని కృంగిపోయాడు.

ఎందుకంటే!

తనకి న్యాయంగా రావాల్సిన అవకాశాన్ని ఇంకెవరికో ఇచ్చారని తెలుసుకుని షాక్ తిన్నాడు.

ఎవరికిచ్చారు.

మొన్నమొన్ననే డిగ్రీ తెచ్చుకున్నవాడికి.

మొన్నమొన్ననే ప్రమోషన్ తెచ్చుకున్నవాడికి.

ఒక జూనియర్ డాక్టర్‌కి అతి సులువుగా ఆ ఉన్నతమైన స్థానాన్ని ఒక టీచింగ్ పోస్టుని, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా ఇచ్చేసారు.

నిజానికి రాష్ట్రంలోని పేరెంట్ ఇన్స్‌టిట్యూషన్‌లో ఆ బాధ్యతగల పోస్టుని నిర్వహించడానికి ఎక్స్‌పీరియన్స్ వున్న మనిషిని పిలిచి బతిమిలాడి మరీ ఇవ్వవలసిన పోస్టుని అతి దారుణంగా ఏమాత్రం ఎలిజిబిలిటీ లేని వాడికిచ్చారు.

ఎలా ఇచ్చారు?

ఎదిసి గ్రేడ్ హాస్పిటల్‌లో ముందు సి, తరువాత బి, ఆ తరువాత ఎ గ్రేడ్ హాస్పిటల్‌కి ప్రమోట్ చేసేవారు.

ఏదీ ఆ రూలు!

అయ్యో ఆ రూలుని ఫూడ్చేసి ఎన్నేళ్ళయిందో ఏమో!

తను పోగొట్టుకున్న అవకాశం, తనకి జరిగిన అన్యాయం పదేపదే గుర్తుకు వచ్చి నిద్ర లేకుండా అయిపోతోంది రాధాకృష్ణకి.

"ఏమండీ ఇక్కడ మనకి బాగానే వుందిగా పోనీలెండి ఆ ఊరికి వెళ్ళకపోతేనేం" అలా అంటూ భర్త బాధని రెట్టింపు చేస్తుందని తెలియక అంది వసుంధర.

"వసూ ట్రాన్స్‌ఫర్ అవలేదన్న బాధ ఒక్కటే కనిపిస్తోంది కదూ నీకు. ఆ బాధ ఎందుకో తెలుసా నీకు. అయినా నీకేం తెలుస్తుందిలే. మా డాక్టర్లలోనే చాలామందికి తెలియదు. కేవలం విశాఖలోనూ, జంటనగరాలలో నూ మాత్రమే మాకు టీచింగ్ వుంటుంది. నాకక్కడికి ట్రాన్స్‌ఫర్ అవుతే తప్ప నేను సూపర్ స్పెషలైజేషన్ చేస్తున్నవారికి టీచ్ చేయలేను. అకడమిక్ ఇంటరెస్టు వున్నప్పుడు నాలాంటి వాళ్ళని రానివ్వకుండా ఇలా జూనియర్లు చేరిపోతే మా గతేం కావాలి. ఇక జీవితాంతం నా చేతుల్లో మరికొంతమంది సూపర్ స్పెషలిస్టులని తయారు చేయలేను. ఒక హాస్పిటల్లో ఇరవైఏళ్ళనుంచి వున్న సీనియర్‌ని ఎలా కదుపుతామని ఇంకోచోట ఇలా జూనియర్స్ వచ్చేస్తే ఇతరులు ఏ ఎదుగూ బొదుగూ లేకుండా కేవలం పేషెంట్లని చూసుకుంటూ బతకాలా? ఇది చాలా దారుణం వసూ'?

మానసికంగా మనిషి చాలా కృంగిపోయాడు.

ఎవరో కోర్టుకెళ్ళమని సలహా ఇచ్చారు.

దగ్గొస్తుంటే దగ్గేలోపల తుమ్ము వస్తుంటే తుమ్మకుండా ఆపేందుకు కూడా కోర్టులు స్టే ఇస్తాయి. కోర్టుకెళ్ళి చూస్తే మంచిదే!!

సరే చూద్దాం. అదృష్టం వుంటే మంచే జరుగుతుందేమోనని పిటిషన్ పెట్టాడు.

సూపర్ స్పెషలైజేషన్ చేసాక కనీసం పదేళ్ళయినా ప్రొఫెసర్‌గా వుండనిదే టీచింగ్ పోస్టు హోల్డు చేయకూడదన్న రూలు ప్రకారం సీనియర్‌నయిన తనకే ఆ పోస్టు రావాలి అని కోర్టుకెళ్ళాడు.

ఏమయిందో కనుక్కుందామని ఓనెల తరువాత కోర్టుకెళ్ళాడు.

మీ ఫైలు మొత్తం మాయమయిందండీ అన్నారు.


అలా ఎలా పోతుంది.

ఇక్కడ అలా జరగడం మామూలేనండీ

కోర్టులోనా?

ఇక్కడున్నది మనుషులేగదండీ.

ఎవరో కక్షకట్టి ఆ పని చేసారని తెలుస్తోంది.



మళ్ళీ అన్ని పేపర్లు డూప్లికేట్ తయారుచేసి పెట్టాడు.

ఆరునెల్ల తరువాత హియరింగ్.

కొండంత ఆశ.

కోర్టు ఏం తీర్పు ఇచ్చింది.

సంక్షై అయిదురోజుల్లోగా గవర్నమెంట్ తన తప్పుని సవరించుకుని పోస్టుని ఎలిజిబిలిటీ వున్నవారికి తొందర గా తేర్చి ఇచ్చేయమంది.

గవర్నమెంట్ అన్యాయం చేసిందని కోర్టుకెడితే మళ్ళీ ఆ గవర్నమెంట్‌కే అధికారం ఇచ్చింది కోర్టు. మధ్యలో ఒక గీత గీసి ప్లస్ పాయింట్లు మైనస్ పాయింట్లు వేసి ప్లస్ పాయింట్లు ఎక్కువున్న తనకే న్యాయం జరగాలని ఎందుకు తీర్పు ఇవ్వలేదు.

నిరాశానిస్పృహలు ముట్టుముట్టి మనిషిని బలహీనం చేస్తున్నాయి.

ఎందుకిలా అవుతోంది?

తన గోడు వినేదెవరు?

మరీ అలా దిగులు పడకోయ్. నాకొక మనిషి తెలుసు. ఇలాంటి కేసుల్లో ఎవర్ని కలవాలి, ఏం చేయాలి అన్నది కరెక్టుగా సలహా ఇస్తాడు. తప్పకుండా కలువు అంటూ చక్రపాణి అడ్రసు ఇచ్చి పంపాడు.

ఎవరో ఏదో చెబితే చేయడం తప్ప జుర్ర పని చేయడంలేదు రాధాకృష్ణకి.

ఎలాంటి సహాయం చేయగలడో కూడా సరిగ్గా తెలియకుండా ఆ మనిషి దగ్గరకెళ్ళాడు.

మనదే కులం!

రాధాకృష్ణ ముఖం ఎర్రబడింది.

"రూలింగ్ పార్టీ కులానికి చెందినవాడివా?

తల అడ్డంగా వూపాడు.

"అపోజిషన్ లీడర్ కులానివా?"

"ఊహూ"

"ఏదన్నా మైనారిటీ గ్రూప్‌కి చెందినోడివా"

"లేదు"

"ఏదైనా వెనుకబడిన తరగతికి చెందినోడివా?"

"లేదు' రాధాకృష్ణ బిగుసుకుపోయాడు.

"పోనీ నీ కులపోడు ఒక్కడంటే ఒక్కడు క్యాబినెట్‌లో వున్నాడా?"

"లేదు"

"అర్థమయింది"

"ఏమిటి"

"నువ్వు ఫార్వర్డ్ క్లాస్ వాడివి"

"అయితే"

"జాలేస్తోంది'?

"అక్కర్లేదు, నేనెవరి దయాదాక్షిణ్యాలమీదా పైకి రాలేదు. స్వయంకృషితో పైకొచ్చినవాడిని" అయినా మీ లెక్చర్లు వినడానికి రాలేదు. మీరేదో సలహా ఇస్తారని చక్రపాణి చెబితే వచ్చాను'?

"అవునయ్యా తెలుసు. పోనీ ఓ రెండున్నాయా"

"ఏమిటి"

"ఐక్షలు"

"సిన్సియర్ ప్రాక్టీసు చేసుకునేవాడి దగ్గర లక్షలుండవమా"

"రాజకీయాల్లోకి ఎందుకొత్తారనుకున్నవేటి? వాళ్ళ కులానికి చెందినవారిని పెద్ద పదవుల్లో ఇరికించేయడానికి. లేదా ట్రాన్స్‌ఫర్లు అప్పాయింట్‌మెంట్ల పేరిట డబ్బు సంపాదించడానికి. అంతేగానీ నీలాటి గిట్టుబాటు కానివాళ్ళని నెత్తికెక్కించుకోడానికి, దేశాన్నుద్ధరించడానికి అనుకున్నావేటి! ఏరకంగా చూసుకున్నా నీకు ఏ అర్హతా లేదు. అవతలోడికి అన్నీ వున్నాయి. అందుకే ఆ పోస్టు వచ్చింది. పోనీ ఓ సంగతి చెప్పు ఇంతవరకూ ఒక్కసారన్నా మినిస్టర్ని కలిసావా?"

"ట్రాన్స్‌ఫర్‌కి మినిస్టరేమిటి"

"హౌస్‌సర్జన్ పోస్టింగ్‌కి, వార్డ్‌బాయ్ పోస్టింగ్‌కి కూడా మినిస్టర్నే కలవాలి"

రాధాకృష్ణకి నీరసం ముంచుకొచ్చింది.

"న్యాయంగా నాకు చెందాలి ఆ ఉద్యోగం"

"పోనీ ఆఖరుగా ఓ పని చేయగలవా"

"ఏమిటి"

"మినిస్టర్ల కాళ్ళట్టుకోగలవా"

దిగ్గున లేచాడు.

"అబ్బబ్బా ఎవరూ చూడకుండానేనయ్యా?"

గుద్దురిమాడు.

"నువ్వీ దేశంలో పుట్టాల్సినోడివి కాదు. చక్రపాణి ఇలాంటి బేవర్సు కేసుని పంపి నా టయిము దండగ చేసాడు. అన్యాయం చేయడానికి ఎవరైనా రెడీగా వుంటారుగానీ, ఇలా న్యాయం కావాలని అడిగితే పిచ్చోడంటారు. వెళ్ళిరా బాబూ'?

నిన్ను కలవడం నాదీ బుద్ధితక్కువ.

"ఇదిగో ఓమాట. మున్సిపాలిటీ వాళ్ళు కుక్కల్ని పట్టుకోవడానికి వెళ్ళినప్పుడు కుక్కబాధతో కుయ్యిమన్నా వదిలేస్తారేమోకానీ మీమీద మటుకు ఎవరూ దయచూపరు. నిన్ను తొక్కెయ్యడానికే దేశం కంకణం కట్టుకుంది."

అతని మాటలు పూర్తి కాకుండానే చెంగున వెనక్కి వచ్చి అతని చొక్కా కాలరు పట్టుకున్నాడు.

"ఒద్దు నన్నేం చేయకు" భయపడిపోయాడతను.

"ఛీ" అని వదిలేసి బయటికి నడిచాడు.

అయినా అతని తప్పేముంది:

సర్వైవల్ ఆఫ్ ది ఫిటెస్టు.

ఎఫిషియన్సీ, ఎలిజిబిలిటీ, సిన్సియారిటీ, సీనియారిటీ, మెరిట్, రూల్, ఇలాటివేవీ ఫిటెస్టు కేటగిరీ పరిధుల్లోకి కూడా రావు.

పొలిటికల్ పవర్.

మనీ వుంటేనే ఫిటెస్టు అవుతారు.

మనస్తాపం తీరేది కాదు.

తను ఫ్రస్ట్రేట్ అవడానికే పుట్టాడు.

కోర్టు తీర్పు ప్రకారం నలభై అయిదురోజుల్లో జరగాల్సిన పని నలభై అయిదు వారాలయినా అమలులో పెట్టబడలేదు.

అసలేం చేయబోతున్నారని కనుక్కుందామని హెల్త్ సెక్రటరీని, డిఎమ్‌ఇని అడిగాడు.

రూల్ ప్రకారం మీరే ఎలిజిబుల్ అని ఫైల్ పంపాం. కానీ హెల్త్ మినిస్టరు కనీసం మిమ్మల్ని మీటింగ్‌కి కూడా పిలవకుండా మా ప్రపోజల్స్‌ని కొట్టేసారు సారీ.

పేద బాధలు పేదవి. వారిలో అసహనం.

బయటకొస్తుంటే యూనిఫారంలో వున్న చప్రాసీకున్న విలువకూడా లేని ఆ ఉన్నతోద్యోగులమీద జాలేసింది

అన్యాయం రాధాకృష్ణని పిచ్చి పిచ్చిచేసింది.

ఆ రాధాకృష్ణని సిటీలో అడుగుపెట్టనివ్వం అంటూ అవతలివాళ్ళు చేస్తున్న కామెంట్ల గురించి తెలుస్తోంది.

ఏదో మిరకిల్ జరుగుతుందేమో!

డాక్టర్ల అసోసియేషన్లు ఏం చేస్తున్నాయి?

కొద్దిరోజుల క్రితం సివిల్ సర్జన్ అసోసియేషన్‌కు ప్రెసిడెంట్ కనిపించి తనని వాటేసుకుని ఏమోయ్ రాధాకృష్ణ నీలాంటి డాక్టర్ల అవసరం వుంది ఇక్కడ వియార్ వెయింటింగ్ ఫర్ యూ అంటూ ప్రేమలొలకబోసాడు.

ఏదీ మరి!

తనింకా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గానే కంటిన్యూ చేస్తున్నాని లోకానికి తెలుపుకోవడానికి అప్పుడప్పుడు దిగజారిపోతున్న హాస్పిటల్స్ గురించి డాక్టర్ల తక్కువ జీతాల గురించి స్టేట్‌మెంట్లు ఇస్తుంటాడు, అంత బాధలోనూ నవ్వు వచ్చింది రాధాకృష్ణకి.



## హాయి

భార్య కన్పించటంలేదని రిపోర్ట్ ఇచ్చిన సాంబమూర్తి మళ్ళీ మర్నాడొచ్చి చెప్పాడు.

"నా రిపోర్ట్‌ను వెనక్కి తీసేసుకుంటున్నా"

"ఎందుకు? మీ ఆవిడ దొరికిందా?"

"లేదు. దొరకలేదు. కానీ పెళ్ళాం లేకపోతే ఎంత హాయిగా ఉంటుందో రాత్రే అర్థమైంది–" రిలీఫ్‌గా చెప్పాడు.

—కర్రె సిద్దిరాములు (వేగుంట)

ఈ అసోసియేషన్లు వెల్‌కమ్ పార్టీలు, ఫేర్‌వెల్ పార్టీలివ్వడానికే మెంబర్లెవరైనా చస్తే కండోలెన్స్ మీటింగ్‌లు పెట్టడానికి పనికివస్తాయి.

స్టూడెంట్లు ఏమైనా ఏక్షన్ తీసుకుంటారా?

వాళ్ళ స్టయిఫెండ్లు పెంచమని ప్రయత్నలు చేస్తారు తప్పితే, అమాయకులు మంచి టీచర్లు కావాలని డిమాండ్ చేసిన దాఖలాలు లేవు.

"ఏమోయ్ ఇది విన్నావా? హైదరాబాద్ మెయిన్ హాస్పిటల్లో నీ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన టీచింగ్‌నే ఎత్తేస్తున్నారు.

"వ్వాట్ ఎంతో కష్టపడి సంపాదించుకున్న రికగ్నిషన్‌ని ఎత్తి పారేయకూడదూ!"

వాళ్ళ వాళ్ళని ఇంకెవరూ వచ్చి కదల్చకుండా ఇంకే సీనియర్ టీచర్ వచ్చి నాకివ్వండి పోస్టు అని అడక్కుండా సూపర్ స్పెషలైజేషన్ సీట్లనే ఎత్తేసారా?



## జయం

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీకి అధ్యక్షురాలయింది జయా బచ్చన్.


నేషనల్ ఫ్రంట్ రాగానే తన పదవికి రాజీనామా చేసింది జయ.


ఇప్పుడు 'వరల్డ్ ఆర్గనైజేషన్ ఆఫ్ చిల్డ్రన్ ఫిలింస్'కి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయింది జయాబచ్చన్.

యునెస్కో ద్వారా గుర్తింపబడిన ఈ సంస్థ పారిస్‌లో వుంది.

జయాబచ్చన్ అంతర్జాతీయంగా పేరు తెచ్చుకోవడం గర్వకారణం!

—ఎన్.జయంతి (జహీరాబాద్)





### దొంగ

“వదినా రాత్రి మీ ఇంట్లో దొంగపడ్డాడా? గోడ దూకుతుంటే మీ ఆయననుకున్నాను. ఆ య్యో దొంగోడన్నమాట!”

“అయితే దొంగను చూశావా? కేకలేయ్యలేదేం?”

“గోడ పెట్టుకుంటే మీ ఆయనేమో క్లబ్‌నుంచి వచ్చారేమో బావుండదని ఊరుకున్నా--” బుగ్గలు నొక్కుకుంటూ చెప్పింది.

యం.కె.వి.సీతారావ్‌ (శీలానగర్)

ఆ హాస్పిటల్ సెంటినరీ ఇయర్ జరుపుకుంటోంది ఎంత గర్వంగా చెప్పుకుంటున్నారు.

ఓ మనిషీ!

నీ స్వార్థానికి లిమిట్స్ వున్నాయా?

నీ అన్యాయానికి అంతు వుందా!

ఆ రాత్రి ఒంటరిగా కూర్చుని శూన్యంలోకి చూస్తున్న రాధాకృష్ణ దగ్గరికి వసుంధర వచ్చింది.

“నాకు మనుషులను చూడాలంటేనే భయంగా వుంది వసూ”?

పసిపాపలా ఆమె గుండెల్లో తల దాచుకుని ఏడ్చాడు.

“ఊర్కోండి మంచికెప్పుడూ అపజయం వుండదు.”

“లేదు పాపాలు చేసేవాళ్ళే హాయిగా వున్నారు”

“ఏమండీ ఏ అఘాయిత్యమూ చెయ్యనని మాటివ్వండి”

ఆమె అలా మాట తీసుకున్నా కూడా అతనిని ఆపలేకపోయింది.

వ్యవస్థ వ్యక్తిని శాస్తే ఏం మిగులుతుంది.

మసి. మసి అయిపోదానికి నిశ్చయించుకుని మందు మింగాడు రాధాకృష్ణ.

హాస్పిటల్‌లో చలనం లేకుండా మృత్యువుతో పోరాడుతున్నాడు.

పిరికివాడు కాకపోతే చావడమెందుకండీ. ధైర్యముంటే అన్యాయం చేసినవాళ్ళని చంపేసి జైలుకన్నా వెళ్ళాలి.

బతికున్న ఓ ధైర్యవంతుడి కామెంట్.

రాధాకృష్ణ ఇలా చేసాడన్న వార్త వినగానే మినిస్టర్ల బుర్రలకి పనెక్కువైంది.

ఏర్పడిన ఖాళీలో వెయ్యడానికి తమ వూరి డాక్టరెవరన్నా వున్నాడేమో అని కనుక్కోవడంలో బిజీ అయిపోయాడు హెల్త్ మినిస్టరు.

ఇదిగో ఈ వార్త చూసావా అంటూ పిఏ చేతికి పేపరిచ్చాడు ముఖ్యమంత్రి.

“పరామర్శకెడతారాండీ”

“ఛట్ ఎక్కడ దొరికావయ్యా. వాడు ఛస్తే పండుగ చేసుకోవాలి. మా కులం వాళ్లెవ్వరైనా రెడీగా ఈ పోస్టుకోసం వున్నారేమో గబుక్కున కనుక్కో”

పిఏ ఫోనువైపు వెళ్ళాడు.

“ఆగు”

ఆగిపోయాడతను.

“నేనేమైనా ప్రధానమంత్రికంటే తీసిపోయానా. నాకూ వోట్లు కావాలి. నా సీటు గట్టిపడాలి. వోటుకి విలువున్నవాడెవడినయినా ఆ పోస్టులో వేస్తే”

“అంటే”

“సూపర్ స్పెషలిస్టు అంటే ఏంటయ్యా”

మెడిసన్ అయ్యాక పోస్టుగ్రాడ్యుయేషన్ అయ్యాక మరో మూడేళ్ళు స్పెషలైజేషన్ చేస్తే సూపర్ స్పెషలిస్టులవుతారండీ”

“అద్గదీ. అసలే ఆటలపోటీల్లో వెనుకబడ్డ సరే పాటలపోటీల్లో అప్రశుతులున్నారి సరే కొంతమందికి ప్రయిజులిచ్చేయ్యాసిందే. రోడ్ల మీద కూడా వారికి ప్రత్యేకంగా స్థానాలని కేటాయించాలని కొత్త కొత్త పథకాలని ఆలోచిస్తున్నా.

ఈ సూపర్ స్పెషలిస్టు పోస్టుని రిజర్వుడు కేండిడేట్‌కి ఇచ్చేస్తా. రేపు పొరపాటున ఎవరైనా నా విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే దాని మీద ఎవరూ చెప్పులదండలు వేయకుండా, పిట్టలు రెట్టలు వేయకుండా చూసుకునే నావాళ్ళు నాకు కావాలి’?

“కానీ సర్”

“ఇంకేం మాట్లాడకు. ఎవరైనా ఒక్క ఏడాది చదివినా చాలు. ఆ పోస్టు ఇచ్చేయమను. ఎవరూ లేకపోతే ఆ చదువు చదివే దాకా ఆ రిజర్వుడు కాండిడేట్ కోసం ఖాళీగా వుంచమని చెప్పానని పేపర్ స్టేట్‌మెంట్ ఇచ్చేయ్”

అందరి ఆశల్ని ఆడియాసలు చేస్తూ కళ్ళు తెరిచాడు రాధాకృష్ణ.

“ఏమండీ ఎందుకిలా చేసారండీ. మమ్మల్ని ఒంటరి వాళ్ళని చేసేద్దామనుకున్నారా?”

“ఛా ఎందుకలా ఫీలవుతావు. బాధని మరవడానికి ఓవర్‌డోస్ తీసుకున్నానంతే. ప్రాణాల్ని తీసుకునేంత పిరికివాడిననుకున్నావా”

“అవునండి మనలాటివాళ్ళు బాధల్ని మరవడానికి అలా ఓవర్‌డోస్ తీసుకోవడం సహజం.

నవ్వింది. ఆ నవ్వుని డామినేట్ చేస్తూ బాధ. ఆ బాధని డామినెట్ చేస్తూ నిట్టూర్పు కూడా చోటు చేసుకున్నాయి ఆమె ముఖంలో.


వారెవ్వా!

కొంతమంది మోనార్క్‌లు ఈ దేశాన్ని పంచేసుకుని ఇష్టారాజ్యంతో ఏలుతూ అనార్కీని సృష్టిస్తుంటే నిన్ను నగ్నంగా చేసి పలుమార్లు మానభంగం చేసినా సిగ్గూశరం లేకుండా అలా రోడ్లమీద తిరుగుతావేం డెమాక్రసీ.

నిన్ను కట్టుకునే ధైర్యంగల మొగాడెవడయినా పుట్టేదాకా ఛ ఓ మూల కూర్చో.

ఏకే చెబుతుంటా!

*






## బాడీగార్డ్

తమ రక్షణకోసం ప్రముఖులు బాడీగార్డులను నియమించుకుంటూ వుంటారు.

హిందీ హీరో మిథున్ చక్రవర్తి కూడా ఓ బాడీగార్డును నియమించుకున్నాడు ఇతను ప్రయివేట్ కాప్ బాడీగార్డుగా వ్యవహరిస్తున్నాడు.

ఇటీవల ఓ చిత్రం షూటింగ్‌లో వుండగా అల్లరిమూక ఒకటి మిథున్‌పైకి దూసుకొచ్చిందట.

అంతే – బాడీగార్డుగారు మెరుపువేగంతో ముందుకు దూకి ఆ ఏడుగుర్నీ ఒక్క చేత్తో నెట్టేసి, సినిమాల్లో హీరో మిథున్‌ని రక్షించి నిజజీవితంలో హీరో అనిపించుకున్నాడుట.

—ఆర్. రామకృష్ణారావు (భోగాపురం)